క్లుప్తంగా

కరాటేలో ఉచిత శిక్షణ

నల్లగొండ టూటౌన్ : షావోలిన్ షోటఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ నుంచి 16 సంవత్సరాలు నిండిన బాలికలకు, మహిళలకు కరాటే, కిక్ బాక్సింగ్, నాన్‌చాక్, జూడోలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బ్లాక్ బెల్ట్ చీఫ్ ఇన్స్ స్ట్రక్టర్ ఇండియా ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఎన్జీ కాలేజీ గ్రౌండ్‌లో, ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సాందీప్ స్కూల్‌లో శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 9849528349 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


అధ్యక్షుడిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

నల్లగొండ టౌన్: బీసీ 'ఏ' లోని 58 కులాలకు సంబంధించిన నూతన కమిటీని ఆదివారం స్థానిక గంగపుత్ర భవన్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంది సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వడ్డెబోయిన సైదులు, ఉపాధ్యక్షులుగా చిక్కుల్ల రాములు, కొప్పు రాంబాబు, నోముల విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా పిల్లి సత్తయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నేలపట్ల సత్యనారాయణ, మునాస ప్రసన్నకుమార్, శంకరయ్య, సింగం వెంకటయ్య, నేలపట్ల రమేష్, కిషన్, సింగం శ్రీనివాస్, వడ్డెబోయిన వెంకటరామకృష్ణ, అంబటి శివ, వెంకన్న, కొప్పు శివ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చండూరు : మండల పరిధిలోని పుల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన వట్టికోటి సైదులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆదివారం తోటి స్నేహితులు రూ.60,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాలకూరి రమేష్, పాలకూరి శ్రీనివాస్, బొబ్బల శేఖర్‌రెడ్డి, బొడ్డు సైదులు, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

నేడు ధర్మయుద్ధ సదస్సు

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు మాదిగలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి సైదులు, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.


లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కనగల్ : శేఖర్ ఇనిస్టిట్యూట్, సత్యసాయి యోగ సేవా కేంద్రం, కనగల్ లయన్స్ క్లబ్, సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని దర్వేశిపురం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం, చైల్డ్ క్యాన్సర్‌పై అవగాహన, రక్తదానం, సీపీఆర్, నేత్రదానంపై అవగాహన, యోగా, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు నర్సింగ్ లక్ష్మయ్య గౌడ్, నీలకంఠం శేఖర్, చీదేటి వెంకటరెడ్డి, నీలకంఠం సుధాకర్, డాక్టర్ మేక ఉమారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

చండూరు(గట్టుప్పల్) : తేరట్‌పల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

తైక్వాండో క్రీడాకారులకు బెల్టులు అందజేత


బెల్ట్‌లు పొందిన తైక్వాండో క్రీడాకారులు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం తైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్ట్ పోటీలు నిర్వహించారు. చిట్యాలతోపాటు రామన్నపేట మండలానికి చెందిన సుమారు ముప్పయి రెండు మంది క్రీడాకారులకు కలర్ బెల్ట్ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో ఇరవై ఒక్క మంది ఎల్లో బెల్ట్‌లు, ఎనిమిది మంది ఎల్లో–1 బెల్ట్‌లు, ఇద్దరు గ్రీన్ బెల్ట్‌లు, ఒక్కరు గ్రీన్–1 బెల్ట్‌లు పొందారు. చీఫ్ ఎగ్జామినర్ బి.శ్రీహరి, కోచ్‌లు సీమ ఫణీంద్ర, కుమార్, పట్టిడ సుధాకర్‌లు పాల్గొన్నారు.

కదలని లారీలు.. ఒడవని ధాన్యం


శాలిగౌరారం మార్కెట్ యార్డులో నిలిచిపోయిన ధాన్యం లోడు లారీలు


శాలిగౌరారం మార్కెట్ యార్డులో పేరుకుపోయిన ధాన్యం రాశులు

- నేటికీ జరగని మిల్‌ట్యాగింగ్
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన 45 వేల క్వింటాళ్ల ధాన్యం
- ఆందోళన చెందుతున్న రైతులు

శాలిగౌరారం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నేటికీ ధాన్యం కేటాయింపులకు సంబంధించిన మిల్ ట్యాగింగ్ జరగకపోవడంతో మిల్లులకు ధాన్యం పంపించే పరిస్థితి లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో గోడౌన్‌లలో నిల్వ చేస్తున్నారు. స్టాక్ పాయింట్ గోడౌన్‌ల వద్ద హమాలీల కొరత ఏర్పడంతో బిహార్ రాష్ట్రానికి చెందిన కూలీలలకు దిగుమతి పనులు అప్పగించినా దిగుమతులు సకాలంలో జరుగక లారీలు నిలిచిపోయాయి. ఫలితంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి తూకం వేసిన ధాన్యం బస్తాలు ఎగుమతులకు నోచుకోక నిల్వలు పేరుకుపోయాయి. దీంతో ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి.

45 వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ

శాలిగౌరారం మండలంలో వానాకాలం సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వం 13 కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ నెల 14న ప్రారంభించింది. వాటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 6, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాలుగు, ఎఫ్‌పీఎఫ్ ఆధ్వర్యంలో మూడు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. ఆయా కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 20 రోజుల వ్యవధిలో 198 మంది రైతుల నుంచి కేవలం 13,901 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం 45 వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండడంతో రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు, ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం, సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు మిల్ ట్యాగింగ్ సమస్యను పరిష్కరించి ధాన్యం కొనుగోళ్లతోపాటూ ఎగుమతులు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.


భైరవునిబండ ఐకేపీ కేంద్రంలో ఎగుమతులకు నోచుకోని ధాన్యం బస్తాలు

నాలుగు రోజులుగా ఎగుమతి కాలేదు



భైరవునిబండ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో నాలుగు రోజుల కిందట మా ధాన్యం తూకం వేశారు. నేటికీ లారీలు రాకపోవడంతో ధాన్యం ఎగుమతి కాలేదు. దీంతో నాలుగు రోజులుగా కేంద్రంలోనే ఉంటూ కావలి కాస్తున్నాం. అకాల వర్షాల భయంతో ధాన్యం బస్తాలపై టార్పాలిన్లు కప్పుకుని రేయింబవళ్లు ఇక్కడే ఉంటున్నాం. లారీలు అధికంగా కేటాయించి ధాన్యం కొనుగోళ్లు, ఎగుమతులు వేగవంతం చేయాలి.

–బీసం నర్సింహ, రైతు, భైరవునిబండ

కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నాం



కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి సుమారు 20 రోజులు గడిచింది. కానీ నేటికీ కొనుగోళ్లు వేగవంతం కావడం లేదు. ఒక్కరోజు కొనుగోలు జరిగితే నాలుగు రోజులు కొనుగోళ్లు నిలిచిపోతున్నాయి. దీంతో ధాన్యం అమ్ముకునేందుకు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నాం. కేంద్రంలో ధాన్యం రాశులు అధికంగా పేరుకుపోవడంతో అడుగుపెట్టే స్థలం లేదు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–మక్క బుచ్చిరాములు, రైతు, శాలిగౌరారం

రచనలు మార్గదర్శకంగా ఉండాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : రచనలు భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య.. తత్వకవి ఉదారి నాగదాసు –2024 సాహితీ పురస్కారం అందుకున్న సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మట్టి కవి డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్యంలో చేస్తున్న కృషి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సాహిత్యంలో ఉన్నతమైన రచనలు చేస్తూ సమాజ పురోగతికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. యాదయ్య రచనలు భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. రిసెర్చ్ స్కాలర్ ఎం.విప్లవ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈసభలో పూజర్ల శంభయ్య, ప్రముఖ కవి కే.దేవేంద్ర, హార్టికల్చర్ అధికారి రావుల విద్యాసాగర్, ప్రజా గాయకుడు పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, కేంద్ర సాహితీ అకాడమి పురస్కార గ్రహీతలు తగుళ్ల గోపాల్, పల్లి పట్టు నాగరాజు, కవి, రచయితలు సాగర్ల సత్తయ్య, ఇమ్మిడి మహిందర్, విజయ్‌కుమార్, రాము, నిర్వాహకులు ఇటికల సరేందర్, మాద శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులుగా ఉండాలి

ప్రజలు పని ఒత్తిడితో సతమతమవుతున్నందున యోగా చేసి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఆదివారం జిల్లా గ్రామీణాభివృద్ధి (సెర్ప్) ఉద్యోగల సంఘం, ఆనందో బ్రహ్మ యోగా మండలి ఆధ్వర్యంలో ఆక్యుప్రెజర్, ఆక్యుపంచర్ వైద్యంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నకిరేకల్ ప్రాంత ప్రజలు సూది మందు లేకుండా ఆక్యుప్రెజర్, ఆక్యుపంచర్ వైద్యంపై అవగాహన కలిగి వాటిని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య, ఆక్యు ప్రెజర్, ఆక్యుపంచర్ డాక్టర్ అలువాల రవి,సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి నర్సయ్య, ఆనందో యోగా మండలి గురూజీలు మిర్యాల సైదులు, రామలింగం, ఐకేపీ ఏపీఎం నరహరి, సీసీలు స్వరూప, తాటిపాముల సైదులు, కౌన్సిలర్లు యరసారపు లక్ష్మీవెంకన్న, నాయకులు పన్నాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం


కనగల్: ఐకేపీ సెంటర్‌లో తడిసిన ధాన్యం


తిప్పర్తి : ధాన్యం ఆరబోస్తున్న రైతులు

నల్లగొండ రూరల్: వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసి పోయాయి. శనివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశుల కిందకు నీరు చేరింది. ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పినప్పటికి భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసింది. ఆర్జాలబావి, గుండ్లపల్లి, ఖాజీరామారం, కొత్తపల్లి గ్రామాల కొనుగోలు కేంద్రాల్లో స్వల్పంగా ధాన్యం మొలకెత్తింది. తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టారు. లారీల కొరత కారణంగా తూకం వేయడం ఆలస్యమవుతోంది. గోదాముల వద్ద లారీల్లో ఉన్న ధాన్యం దిగుమతి కాకపోవడంతో కొనుగోలు కేంద్రాల నుంచి ఎగుమతి కావడం లేదని రైతులు చెబుతున్నారు.

కనగల్: మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. భారీగా నీరు నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేతికి వచ్చిన పంట కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే ముందు ఇలా కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాశులు తడిసిపోయాయి. ధాన్యం చుట్టూ వర్షం నీరు చేరడంతో రైతులు ధాన్యం ఆరబోసుకుంటున్నారు.

రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


అయిటిపాములలో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా నేటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి క్వింటాలుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతుల కష్టాలు పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమాద వీరమ్మసైదులు, బెల్లి మహాలక్ష్మిసుధాకర్, మల్లెబోయిన కృష్ణ, వడ్డె సైదిరెడ్డి, కత్తుల నరేందర్ తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు రూ.2500 ఇవ్వాలని, ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలడుగు ప్రభావతి, కొండ అనురాధ, నలపరాజు సైదులు, కొండ వెంకన్న, పోలె సత్యనారాయణ, లింగస్వామి, కోట్ల అశోక్‌రెడ్డి, రవీందర్, ఎల్లయ్య, భూపాల్, యాదగిరి పాల్గొన్నారు.

మర్రిగూడ బైపాస్‌లో ట్రాఫిక్ జామ్


బైపాస్‌లో నిలిచిన వాహనాలు

నల్లగొండ క్రైం: పట్టణ శివారు మర్రిగూడ బైపాస్‌లో ఆదివారం సాయంత్రం మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది. హైదరాబాద్ రోడ్‌లోని చర్లపల్లి గ్రామ శివారు వరకు.. అద్దంకి వైపు ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు సెంటర్ వరకు భారీగా రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. దీపావళి పండుగ ముగియడంతో హైదరాబాద్ వెళ్లే వాహనాల సంఖ్య భారీగా ఉండడం, సాయంత్రం సమయంలో హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్లే భారీ వాహనాలు బైపాస్‌లో ఎదురయ్యాయి. దీంతో వన్‌వే కారణంగా భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడడం, కంకర ఉండడంతో కంకర రాళ్లు ఎగిరి వాహనదారులకు తగుతున్నాయి. రోడ్డుపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా ట్రాఫిక్ పోలీసులే పూడ్చివేశారు.

డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం


వేడుకల్లో పాల్గొన్న నాయకులు

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కోట్ల అశోక్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డీవైఎఫ్ఐ జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్తిక్, రాము, రఘువరణ్, శ్రీనివాస్, యాదగిరి, రావణ్, రవికుమార్, హనుమంతరావు, వెంకటేష్, సురేష్, కిరణ్, శివ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

చిట్యాల: రైతుల సమస్యలను పరిష్కరించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాలలో ఆదివారం జరిగిన సీపీఎం పట్టణ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. జిట్ట సరోజ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, కత్తుల లింగస్వామి, మేడి సుగుణమ్మ, ఐతరాజు యాదయ్య, మాదరబోయిన వెంకన్న, పాలమాకుల అర్జున్, జిట్ట స్వామి, ఏళ్ల మారయ్య, చంద్రమౌళి, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

అనాథలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న మహేష్

నాంపల్లి : మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్–యాదమ్మ దంపతులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా ఈ విషయాన్ని మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గురిజ మహేష్ హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీవ్యాల్ వివరించారు. వారు స్పందించి ఆ బాధితులకు నెలకు రూ.10వేల చొప్పున 7 నెలల పాటు ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం రూ.10వేలను మహేష్ ద్వారా వారికి అందజేశారు. కార్యక్రమంలో దామెర దేవేందర్, తిరుమలయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటాం

రామగిరి(నల్లగొండ): బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ధర్మ టీచర్స్ యూనియన్(డీటీయూ) ముందుంటుందని డీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్ అన్నారు. ఆదివారం స్థానిక ఎలక్ట్రికల్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీటీయూ రాష్ట్ర కార్యదర్శి పామిడి శంకర్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు దామెర బాబురావు, జిల్లా కన్వీనర్ బొంగరాల నాగయ్య, జిల్లా కో కన్వీనర్లు పేర్ల వెంకటేశ్వర్లు, తక్కలపల్లి వెంకటేశ్వర్లు, కత్తుల సుధాకర్, యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్, రవికుమార్, సంపత్ పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు పోరాడుతున్న సీపీఐ

చిట్యాల: సమ సమాజ స్థాపనకు సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా సమితి సభ్యుడు బొడిగె సైదులుగౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ గ్రామ కార్యదర్శి జిల్లా సత్యం, బొడిగె బక్క శెట్టి, జిల్లా లక్ష్మయ్య, ఏర్పుల రాములు, సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, రవి, శేఖర్ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి బుచ్చిరెడ్డికి సన్మానం


బుచ్చిరెడ్డిని సన్మానిస్తున్న సాహితీవేత్తలు

కనగల్ : మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి ఘనంగా సన్మానించారు. బుచ్చిరెడ్డి బాల సాహిత్యానికి చేస్తున్న సేవలకు గాను.. తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునాస వెంకట్, అంబటి వెంకన్న, కృష్ణ కౌండిన్య, అనంతోజు మోహన్ కృష్ణ, ఎడ్ల సైదులు, సాహితీ సంస్థ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ హసేన, బూరుగు గోపికృష్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి : పట్టణంలోని హైస్కూల్‌లో 2007–08 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

మంత్రి ఆర్థికసాయం

కనగల్ : ఏఎమ్మార్పీ ప్రధాన కాలువలో ఈతకు వెళ్లి మృతిచెందిన సురవరం దామోదర్, ఫణీంద్ర వర్మ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం పంపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వెంకటరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, పగిడిమర్రి మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డిలు ఆ సాయాన్ని ఆదివారం మృతుడు దామోదర్ భార్య ధనలక్ష్మికి అందజేశారు. తండ్రీకొడుకుల మృతదేహాలపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోము సోక్కయ్య, కారింగు స్వామి, సురవరం లింగయ్య, నక్క శివ, కొండల్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

చండూరు(గట్టుప్పల్) : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరిగే సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, బొట్ట శివకుమార్, వల్లూరి శ్రీశైలం, కృష్ణా, రావుల నరసింహ, యాదగిరి, కర్నాటి వెంకటేశం, రాములమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల దినోత్సవం


వినతి పత్రం అందజేస్తున్న వినియోగదారులు

నకిరేకల్ : విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని నకిరేకల్ విద్యుత్ ఏడీఈ పి.నాగేశ్వరరావు కోరారు. నకిరేకల్‌లోని విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో ఆదివారం డివిజన్ స్థాయిలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి ఆయన వినతి పత్రాలు స్వీకరించారు. స్థానిక ఏఈ సాయిగణేష్, శ్రీధర్, శ్రీకాంత్, సిబ్బంది క్రాంతికుమార్, నర్సింహ, రవి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మాలధారులకు షెడ్ ఏర్పాటు

మర్రిగూడ : కార్తీకమాసం సందర్భంగా మాలధారుల సౌకర్యార్థం మండలంలోని యరగండ్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నర్సింహారెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి రూ.1.35 లక్షల వ్యయంతో షెడ్ నిర్మించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు షెడ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కాకులవరం అశోక్‌రెడ్డి, ఇబ్రహీం, యాదయ్య పాల్గొన్నారు.

పెద్దవెంకన్నకు నివాళి

నార్కట్‌పల్లి : సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు అమనగంటి పెద్దవెంకన్న 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి మండల కేంద్రంలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డితో కలిసి జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఎంఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

నకిరేకల్ : బహుజన మహాసభ(బీఎంఎస్) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నకిరేకల్ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల వెంకన్న సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఎనుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా చెట్టిపల్లి కాశీరాం, గౌరవ అధ్యక్షుడిగా అక్కెనపల్లి వీరస్వామి, కో కన్వీనర్‌గా నల్గొండ శ్రీను, సభ్యులుగా బొల్లికొండ లింగయ్య, రవి, యాతాకుల శేఖర్, గిరిప్రసాద్, నల్గొండ లింగయ్య, సైదులు ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు

నల్లగొండ రూరల్: తమ సమస్యలు పరిష్కరించే వారికే మద్దతు ఉంటుందని గురుకుల ప్రిన్సిపాళ్ల సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని చైతన్య కళాశాలలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నిమ్మల జితేందర్, అజయ్ కుమార్, విష్ణుమూర్తి, రమేష్, వెంకటయ్య, స్వప్న, సునీత, అరుణ, జహీరున్నిసా, వేణుగోపాల్, విద్యాసాగర్, రవి, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, భిక్షపతి పాల్గొన్నారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు